ప్రకాశం జిల్లా తేదీ:14.12.2024

**అపహరణకు గురైన బాలుని గంటల వ్యవధిలో కనిపెట్టిన ప్రకాశం జిల్లా పోలీసులు**

**కేవలం గంటల వ్యవధిలో బాలుడిని గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ప్రకాశం జిల్లా పోలీసులు**

**బాలుడు ఆచూకీ కొనుగొనుటకు జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐ.పి.ఎస్ గారి స్వీయ పర్యవేక్షణలో 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు**

**తమ కుమారుడును సురక్షితంగా అప్పగించినందుకు జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

పది నెలల బాలుడి కిడ్నాప్ !!!
రంగంలోకి దిగిన ప్రకాశం పోలీసులు!!!
కథ సుఖాంతం! తల్లి ఒడి చేరిన బాలుడు

ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు తల్లి ఊర్వశి, తండ్రి ప్రదీప్ సుమారు ఐదు సంవత్సరాల నుంచి ఒంగోలులోని కార్ కేర్ షాప్ నందు మెకానిక్ గా పని చేయుచున్నారు. నిన్న ఊర్వసి తన పక్కింట్లో పనిచేసే దయామని తన పది నెలల పిల్లవాడిని చూసుకోమని చెప్పి స్నానానికి వెళ్ళగా, స్నానానికి వెళ్లి తిరిగి వచ్చి బాబుని ఇవ్వమని అడగగా కొట్టు దాకా వెళ్లి వచ్చి బాబుని ఇస్తానని చెప్పి బాబుని తీసుకుని వెళ్లిపోయినది. ఎంతసేపటికి తిరిగి రాకపోయేసరికి వెతికి దయామని పనిచేసే ఇంట్లోకి వెళ్లి చూడగా ఆమె బట్టలు కూడా కనపడినందున అనుమానించి నిన్న సాయంత్రం సుమారు మూడు గంటల సమయంలో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. వెంటనే కేసు నమోదు చేసిన తాలూకా పోలీసులు ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేయగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో 5 బృందాలు వన్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో ఒక బృందం, టూ టౌన్ సిఐ ఆధ్వర్యంలో రెండో బృందం, తాలూకా సిఐ ఆధ్వర్యంలో మూడో బృందం, రూరల్ సీఐ ఆధ్వర్యంలో నాలుగో బృందం, సింగరాయకొండ సిఐ ఆధ్వర్యంలో 5వ బృందం, కిడ్నాప్ అయినా బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తూ బాలుడు యొక్క ఫోటోలను మరియు కిడ్నాప్ చేసిన వ్యక్తి యొక్క ఫోటోలను అన్ని వాట్సఅప్ గ్రూపుల్లోనూ మహిళా పోలీస్ వాట్సఅప్ గ్రూప్లో విలేజ్ వాట్సప్ గ్రూపుల్లోనూ, రైల్వే పోలీస్ వాట్సాప్ గ్రూపు లోను ఇలా అన్ని వాట్సఅప్ గ్రూపుల్లో షేర్ చేయడంతో ఎస్పీ గారికి రాబడిన సమాచారంతో తాలూకా సిఐ గారు మరియు హెడ్ కానిస్టేబుల్ సింగయ్య మరియు హెడ్ కానిస్టేబుల్ రవిలతో కలిసి గుడ్లూరు మండలంలోని మామిడి తోటలో కిడ్నాపైన బాలుడిని ఉంచారని తెలుసుకొని ఉలవపాడు ఎస్సై అంకమ్మ సహకారంతో మామిడి తోటలోకి వెళ్ళగా పోలీసులు రాకను గమనించిన వారు బాలుడిని మణికంఠ మరియు దయామణి(30సం) అక్కడ వదిలేసి పరారైనారు. అక్కడ కిడ్నాప్ గురైన బాలుడిని రక్షించి పోలీస్ స్టేషన్కు తరలించడం అయినది. ఈరోజు కిడ్నాప్ అయిన బాలుడుని ఎస్పీ గారు చేతుల మీదగా బాలుడి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుంది .

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు వేగంగా స్పందించి మరియు సంఘటన జరిగిన గంటల వ్యవధిలోనే కేసును చేదించినందుకు ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ కె అజయ్ కుమార్,

ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హాజ రత్తయ్య, ఒంగోలు తాలూకా ఎస్ఐ కృష్ణ పావని, ఉలవపాడు ఎస్ ఐ అంకమ్మ, ఎస్బి ఏఎస్ ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ సింగయ్య, కానిస్టేబుల్ వెంకట్రావు, శ్రీనివాసరావు, లను జిల్లా ఎస్పీ గారు అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు.








